ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 06.11.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జార్ఖండ్ , మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రచారం ఉధృతం చేసాయి.
2. ప్రభుత్వ రంగ సంస్థలు తమ ఆర్ధిక, ప్రణాళికావ్యవస్థలను పటిష్టం చేసుకుని, మార్కెట్ సవాళ్ళకి దీటుగా పని చేయాలనీ ప్రభుత్వం పిలుపునిచ్చింది.
3. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.
4. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్ చురుకుగా సాగుతోంది.

**DAY JHARKHAND – CAMPAIGNING**భ జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో మొదటి విడత పోలింగ్కు ఇంకా వారం రోజులే మిగిలి ఉండడంతో ప్రచారం ఉద్యతంగా జరుగుతుంది. ఈనెల 13వ తేదీన రాష్ట్రంలో 403 నియోజకవర్గాల్లో మొదటి విడత పోలింగ్ జరుగుతుంది. కూడర్మా లో ఈరోజు ఎన్నికల సభలో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సూరైన రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని అవినీతి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించేందుకు ఈ ఎన్నికలు మంచి అవకాశమని అన్నారు. మరోపక్క జార్ఖండ్ ముక్తి మోర్చా సీనియర్ నాయకుడు ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ భారతీయ జనతా పార్టీ మతం పేరిట సమాజాన్ని విడదీస్తోందని ఆరోపించారు. రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ రాంచీ లోహర్ దాగాలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ ... ఝార్ఖండ్ ను బీజేపీ అధికారంలో ఉండగానే ఏర్పాటు చేశారనీ, ఆ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హజారీబాగ్ రాంచీలో ఎన్నికల సభల్లో పాల్గొని బీజేపీ మతం పేరిట సమాజాన్ని విచ్చిన్నం చేస్తోందని ఆరోపించారు.

**NSD**

**MAHA-CAMPAIGNING**: మహారాష్ట్రలో కూడా శాసనసభ ఎన్నికలకు ప్రచారం ప్రారంభమైంది . రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు బహిరంగ సభలు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే సతారా లో అనేక ర్యాలీల లో ప్రసంగించి తమ అభ్యర్థులకు ఓటు

వేయాలని కోరారు . వివిధ సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు . మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బిజెపి నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ నాగపూర్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం అధ్యక్షుడు శరత్ పవార్ బారామతి జిల్లాలో ఎన్నికల సభలో ప్రసంగించారు.

**NSD**

**REV. JHARKHAND- BJP SUSPENSION**: జార్ఖండ్లో భారతీయ జనతా పార్టీ తమ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న 30 మంది నాయకులను సస్పెండ్ చేసింది . తిరుగుబాటు బిజెపి నాయకులను నామినేషన్లు దాఖలు చేసినందుకు ఆరేళ్ళ పాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండి చెప్పారు. 81 మంది సభ్యుల ఝార్ఖండ్ శాసనసభకు ఈనెల 13, 20 తేదీల్లో రెండు విడుదలగా ఎన్నికలు జరుగుతుండగా నవంబర్ 23వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.

**NSD**

**JHARKHAND-ECI-NGOs**: మరోపక్క భారత ఎన్నికల కమిషన్ జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో ఎన్నికల విధుల నుంచి ప్రభుత్వేతర సంస్థలు స్వయం సహాయక బృందాలు సభ్యులను నిషేధించింది. జిల్లా ఎన్నికల అధికారులకు ఇందుకు సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత ఓటర్ల స్లిప్లు ఈనెల 8వ తేదీ వరకు పంపిణీ చేస్తారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కె రవికుమార్ తెలియజేశారు . శాసనసభ ఎన్నికల ప్రకటన వెలువడినప్పటి నుంచి వివిధ ప్రాంతాల నుంచి 150 కోట్ల రూపాయల మేరకు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ప్రవర్తన నియమావళి ఉల్లంఘున గాను 31 ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు.

**NSD**

**PSBs-REVIEW MEET**: ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై ఆర్థిక సేవల విభాగం నిన్న ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి బహుళ కోణాల్లో ప్రభుత్వ రంగ సంస్థల సాధిస్తున్న ప్రగతిని సమీక్షించింది . పిఎస్యుల మేనేజింగ్ డైరెక్టర్లు ముఖ్య కార్యనిర్వాహ ణ అధికారులతో ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు నిన్న ఈ సమావేశం నిర్వహించారు . ఆర్థిక స్థిరత్వం డిజిటల్ పథకాలు సైబర్ భద్రత కస్టమర్ కేంద్రంగా తీసుకుంటున్న చర్యలు వ్యవసాయం , సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమల వంటి ప్రాధాన్య రంగాలు ప్రభుత్వ ఆర్థిక పథకాలు మొదలైన వాటి గురించి ఈ సమీక్షలో చర్చించారు . ప్రభుత్వ రంగ సంస్థలు ఉత్తమ ఆర్థిక ప్రణాళిక వ్యవస్థలను మరింత పటిష్టం చేసి ఆవిర్భవిస్తున్న మార్కెట్ పరిస్థితుల సవాళ్లు, కొత్త సైబర్ భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు మరింత సిద్ధం కావాలని నాగరాజు పిలుపునిచ్చారు. మెరుగైన సైబర్ భద్రత డిజిటల్ మౌలిక సదుపా యాలను ఏర్పాటు చేసుకోవాలని కస్టమర్లకు మరింత

మెరుగైన రక్షణ అందించాలని ఆయన పిలుపునిచ్చారు . ప్రధానమంత్రి జన ధన యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పింఛన్ యోజన మొదలైన అనేక ప్రభుత్వ పథకాల ద్వారా సాధించిన ప్రగతిని కూడా ఈ సమావేశంలో సమీక్షించారు.

**NSD**

**MAHA-DGP**: మహారాష్ట్రలో భారత ఎన్నికల కమిషన్ సంజయ్ కుమార్ వర్మను రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ గా నియమించింది , అంతకుముందు ప్రతిపక్షాల ఫిర్యాదు ఆధారంగా రష్మీ శుక్లా ను డిజిపి పదవి నుంచి ఎన్నికల కమిషన్ తొలగించింది. మహారాష్ట్రలో ఈనెలాఖరులో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సంజయ్ కుమార్ వర్మ ప్రస్తుతం లీగల్ టెక్నికల్ విభాగం డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తున్నారు.

**NSD**

**ICG-MEETING**: 26వ జాతీయ OIL లీకేజ్ విపత్తు నిర్వహణ అత్యవసర ప్రణాళిక పైన భారత తీర ప్రాంత రక్షక దళం కోస్ట్ గార్డ్ నిన్న న్యూఢిల్లీలో సమావేశం నిర్వహించింది . కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ పరమేష్ శివమణి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు . భారతదేశానికి చెందిన సముద్ర జలాల్లో జరిగే అత్యవసర పరిస్థితులు ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మన దేశం సన్నతను ఈ సమావేశంలో సమీక్షించారు. సముద్రంలో చమురు, రసాయనాలు, స్పిల్ అయ్యే ప్రాంతీయ ముప్పులను ఈ సమావేశంలో సమీక్షించిన శివమణి వివిధ భాగస్వాముల మధ్య మరింత సహకారంతో సమన్వయం పెరుగుతుందని కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి సముద్రంలో నౌకల ప్రమాదంలో చమురు లీకేజ్ జరిగిన సందర్భాల్లో పర్యావరణానికి కనీస నష్టంతో చర్యలు తీసుకోగలుగుతామని చెప్పారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేవులు ఆయిల్ హ్యాండ్లింగ్ సంస్థలకు చెందిన 80 మందికి పైగా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**NITI AAYOG - JAL UTSAV**: నీటి నిర్వహణ సంరక్షణ సుస్థిర నిర్వహణ పట్ల అవగాహన కలిగించేందుకు నీతి ఆయోగ్ ఈరోజు నుంచి జల్ ఉత్సవ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 15 రోజులపాటు జరిగే ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూచన మేరకు నిర్వహిస్తున్నారు . డిసెంబర్లో మూడవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సదస్సులో ప్రధానమంత్రి నది ఉత్సవ్ మాదిరిగా జల ఉత్సవ నిర్వహించాలని సలహా ఇచ్చారు . 20 ఆకాంక్ష జిల్లాల్లోనూ, బ్లాకుల్లోనూ ఈరోజు నుంచి ఈనెల 24వ తేదీ వరకు జల ఉత్సవాన్ని నిర్వహిస్తామని జాతీయ జీవన్ మిషన్ , జలశక్తి మంత్రిత శాఖలో మంచినీరు పారిశుద్ధ్య శాఖతో సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రచార కార్యక్రమాన్ని 20 రాష్ట్రాల్లో నిర్వహించనున్నారు.

**NSD**

**J&K-TERRORISTS**: జమ్మూ కాశ్మీర్లో ఉత్తర కాశ్మీర్లోని బందీపుర జిల్లాలో అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు నిన్న రాత్రి సమాచారం అందుకున్న భద్రత దళాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. సైన్యం, జమ్ము కాశ్మీర్ పోలీసులు , కేంద్ర రిజర్వు పోలీస్ బలగాలు అటవీ ప్రాంతంలో ఈ గాలింపు ప్రారంభించినట్లు సైన్యానికి చెందిన చీనారు కోర్ ప్రతినిధి తెలియచే శారు. అటవీ ప్రాంతంలో దాగివున్న ఉగ్రవాదులు భద్రత దళాలపై కాల్పులు జరపడంతో ఎదురు కా ల్పులు ప్రారంభమై కడపటి వార్తలు అందే సరికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు అందవలసి ఉంది.

**NSD**

**PARLIAMENT SESSION:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈనెల 25వ తేదీ నాడు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు డిసెంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతాయి. నవంబర్ 26న రాజ్యంగం ఆమోదించి 75 సంవత్సరాలు కావడంతో సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్ లో వేడుకలు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**EVE. US PREZ VOTING:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటింగ్ నిన్న ప్రారంభమైంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమల హ్యారిస్ అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నారు. 538 ఎలక్ట్రోరల్ కాలేజ్ ఓట్లలో 270 ఓట్లు గెలుచుకున్న వారు విజేతగా ఆవిర్భవిస్తారు . ఇప్పటికే 82 మిలియన్ల మందికి పైగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేశారని ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలోని ఎలక్షన్ ల్యాబ్ తెలియచేసింది.

**NSD**

**ISRAEL-NEW DEFENCE MINISTER**: ఇజ్రాయిల్లో ప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాకు రక్షణ మంత్రి యోవ గాలాని తొలగిస్తున్నట్లు ప్రకటించారు . పరస్పర విశ్వాసంలో కొరత ఏర్పడ్డందుకు రక్షణ మంత్రిని పదవి నుంచి తొలగిస్తున్నట్లు ఆయన చెప్పారు . రక్షణ మంత్రి స్వతంత్రంగా ఎటువంటి సంప్రదింపులు లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని , క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా ప్రకటన చేసి ఇజ్రాయిల్ శత్రువులకు పరోక్షంగా తోడ్పడుతున్నారని ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

**MAHA-CAMPAIGNING**

Campaigning for the ensuing assembly elections in Maharashtra has kick started and is now in full swing with political leaders from all parties addressing rallies and trying to woo the voters in their favour.

Maharashtra Chief Minister Ekanth Shinde addressed numerous rallies in Satara to seek support for Koregaon candidate Mahesh Shinde and Patan candidate Shambhuraj Desai. He informed voters about the welfare schemes like Ladki Behan, Annapurna and Vyoshree and promised that Mahayuti government will remain committed to the welfare of all sections of society, especially farmers in their second term too.

Maharashtra’s Deputy Chief Minister and BJP candidate from South-West Nagpur held a grand rally to meet and greet voters from his constituency. The chief of NCP(SP) Sharad Pawar today once again hinted that he may retire from active politics after the end of his current tenure as Rajya Sabha MP. Addressing a rally in Baramati for his party’s candidate Yugendra Pawar, who will take on his uncle Ajit Pawar, the veteran leader said voters have never disappointed him but he has to stop somewhere. Mr. Pawar, however, clarified that he will not stop serving the people.

Canvassing for MVA in Kolhapur’s Radhanagari, Shiv Sena(UBT) chief Uddhav Thackeray said the forthcoming elections is a fight between those who love the state and others who hate it.

Meanwhile, the issue of rebel candidates continues to trouble both the major alliances. While Shiv Sena (UBT) expelled five party functionaries for indulging in anti-party activities; former BJP MP from Nandurbar Heena Gavit has resigned from the party's primary membership today. She will contest the Akkalkuwa Assembly seat as an independent candidate and will be up against Mahayuti’s official candidate, Shiv Sena leader Amashya Padvi.

**TRIPTI :: AASHISH MP-I 06.11.2024**

**REV. JHARKHAND- BJP SUSPENSION**

In Jharkhand, the BJP has expelled 30 leaders from the party for contesting as Independent candidates against party nominees in the upcoming Assembly elections. These are, Chandrma Kumari from Palamu, Kumkum Devi from Hazaribag, Juli Devi from Dumka, Balwant Singh from Latehar, Arvind Singh from Kharswan, Banke Bihari from Hazaribag, Chitranjan Sao from Bokaro and Hazari Prasad Sahu. State BJP President Babulal Marandi said, the rebel **BJP leaders were expelled for six years** for filing nominations and contesting against the authorised candidates by defying the party's policies. Elections to the 81-member Assembly will be held in two phases on 13th and 20th of this month while counting will be undertaken on 23rd November.

**K.K. LAL/JHARKHAND/MAIL/0540**

**PARLIAMENT WINTER SESSION**

Winter session of Parliament will be held from 25th November to 20th December. Parliamentary Affairs Minister Kiren Rijiju said in a social media post that on 26th November, the 75th Anniversary of the adoption of Constitution would be celebrated in the Central Hall of Samvidhan Sadan.

**<><>Suparna/1549 hrs**

**SANJIO::RZ EP-I 05.11.2024**

**MAHA-DGP**

The Election Commission of India has appointed Sanjay Kumar Verma as Maharashtra’s new Director General of Police. This comes a day after Rashmi Shukla was removed from the post following numerous complaints by the opposition parties in Maharashtra, where assembly elections are due later this month. Currently serving as Director General of Legal and Technical, Sanjay Kumar Verma is a 1990-batch IPS officer.

**<><><> C PRARTHNA, NISHA MOHAN RANEY/ MUMBAI/ MAIL/ 1626**

**BAIG: SUSHMA NP-I 05.11.2024**

**PSBs-REVIEW MEET**

Department of Financial Services,DFS Secretary M. Nagaraju today chaired a key review meeting with the Managing Directors,MDs and Chief Executive Officers,CEOs of Public Sector Banks,PSBs to evaluate the performance and progress of PSBs across multiple dimensions. These included financial stability, digital initiatives, cybersecurity, customer-centric measures, and support for priority sectors such as agriculture, MSMEs, and government financial inclusion schemes.

DFS Secretary Nagaraju urged the PSBs to further strengthen their financial and operational frameworks in response to evolving market conditions and growing cybersecurity challenges. He stressed the need to increase Current Account Savings Account,CASA deposits to drive sustainable credit growth and enhance digital and cybersecurity infrastructure to ensure better customer protection.

The meeting also focused on the progress of various Financial Inclusion schemes, including the Pradhan Mantri Jan Dhan Yojana, Pradhan Mantri Jeevan Jyoti Bima Yojana, Pradhan Mantri Suraksha Bima Yojana, Atal Pension Yojana, Pradhan Mantri Mudra Yojana, Stand Up India, PM SVANidhi, PM Vishwakarma, and PM Surya Ghar Yojana, among others. These schemes are designed to improve access to credit and promote economic empowerment.

**<><>AKSHIT/2321**

**TRIPTI :: AASHISH MP-I 06.11.2024**

**JHARKHAND-ECI-NGOs**

The Election Commission of India has debarred NGOs, Self Help Groups and Self

Help Institutions from election related duties during Jharkhand Assembly Elections. The commission has instructed all District Election Officers in this regard. Chief Electoral Officer K.Ravi Kumar said, voters slips for the first phase of polling will be distributed till 8th of this month.

**[S/B- K.RAVI KUMAR]**

The Chief Electoral Officer also informed that since the announcement of the assembly elections, 151 crore rupees have been seized from different parts of state in search operations. So far, 31 FIRs have been lodged for violation of model code of conduct. The first phase of polling will be held on 13th while for second phase it will be held on 20th of this month. Counting of votes will be undertaken on 23rd November.

**K K LAL/JHARKHAND/MAIL/0534**

**TRIPTI :: AASHISH MP-I 06.11.2024**

**J&K-TERRORISTS**

In Jammu & Kashmir, security forces launched a joint operation in the forest area of North Kashmir's Bandipora district last night after specific inputs regarding the presence of terrorists. Army's Chinar Corps spokesperson confirmed on "X" that a joint operation was launched by Army, J&K Police and CRPF in general forest area of Chuntawadi Kaitsan.

The spokesperson said, that based on specific inputs about the presence of terrorists, the security forces reached the suspected spot in the dense woods. The hiding terrorists opened fire leading to gunfight. The operation was still in progress when reports last came in. Further details are awaited.

**CB/TARIQ RATHER/SRINAGAR/MAIL/0556**

**BAIG: SK NP-II 05/11/24**

**ISRAEL-NEW DEFENCE MINISTER**

Israeli Prime Minister Benjamin Netanyahu has announced to remove defence minister Yoav Gallant, citing a crisis of trust between them. Gallant will be replaced by Foreign Minister Israel Katz, while Minister without Portfolio Gideon Sa'ar will take over as Foreign Minister. In a letter released by the Prime Minister's office, Netanyahu informed Gallant that his tenure would end 48 hours from receipt of the letter, thanking him for his service. Netanyahu accused Gallant of making decisions and statements that contradicted Cabinet decisions and indirectly aiding Israel's enemies. The move marks a dramatic shift after Netanyahu nearly removed Gallant in September but reversed his decision.

**<><><>BAIG/IANS/0142 HRS**

**BAIG: SK NP-II 05/11/24**

**NT. US PREZ VOTING**

Millions of Americans are casting their votes on Election Day as Republican

candidate Donald Trump and Democratic contender Kamala Harris battle for the presidency. Polling stations across the U.S. opened early Tuesday, with voters lining up in eastern states and others following suit as the day progresses through all six time zones. Trump and his wife, Melania, voted at the Mandel Recreation Center in Palm Beach, Florida, where he expressed confidence, saying it “looked like Republicans have shown up in force.” Meanwhile, Harris, who cast her ballot by mail, urged Americans to "get out and vote." Ahead of Election Day, more than 83 million Americans had already voted early, either in person or by mail, out of approximately 244 million registered voters nationwide. Unlike most elections, US presidential races are decided not by the national popular vote but by the Electoral College. This means the election is essentially a contest across 50 states, with the winner of each state securing its electoral votes. Forty-eight states award all their electoral votes to the winner, while Nebraska and Maine split theirs by both statewide and district vote totals. The number of electoral votes in each state is based on population, giving the largest states the most influence in determining the outcome. A candidate needs 270 of the 538 electoral votes to win the presidency. In 2020, voter turnout was around 66 percent, and now polls are predicting a tight race, with both candidates battling it out in a fiercely competitive contest.

**<><><>BAIG/CB/SOURCES/0209 HRS**